ESTD. 1930          ప్రతి 3 అణాలు          REG. No. M. 3152

# జమీన్‌రైతు

సంపుటి — 23
సంచిక — 8
★
2—3—51
శుక్రవారం

మేనేజింగు ఎడిటరు: నెల్లూరు వెంకటామానాయుడు.   ★   నెల్లూరు   ★   సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి.

## ఆంధ్ర రాజకీయాలు

...కాలంలో బడ్జెటు ఆమోదించని కారణంగా ...టూరు మునిసిపాలిటీ రద్దుచేస్తామన్న ప్రభు... పుర్తిరువు నిజంగా అమలుజరిగిపోతుందేమో ...భయపడేవారున్నారంటే నమ్మడంకష్టం.

...అయినా యీవారంలో బడ్జెటు ఆమోదం ...పొందింది. ఆ గండం గడిచిపోయింది. ఏవిధంగా ... రద్దు కావాలనే శ్రీ నడింపల్లి నరసింహారావు ... బడ్జెటు వాయిదా వేయాలనికోరి, తీర్మానం ...పాదిస్తే, మద్రాసు శాసనసభా సభ్యుడు, ...లకు సలాంవారి బృందం సహాయంతో ...ల బడ్జెటును ఆమోదింపచేసికోగలిగాడు. ...యిదాతీర్మానం ఓడిపోయింది.

...ధర్మిక్ పున్నారావు రాష్ట్రకాంగ్రెసు అధ్య... ఎక్కివ ఎన్నికవడం కాక, రాష్ట్రకాంగ్రెసు ...నుకున్న క్రమశిక్షణ చర్యకూడా పట్టాభి ...రాష్ట్రపతిగా రద్దుచేయించుకున్న మంత్రివర్గ... ...కుంది. ఆయన కొన్నింటి రద్దవుతుందా?

ఈ దెబ్బతో మధ్యన సలాంగారి స్వతంత్ర... ...ం రద్దయిపోయింది.

*  *  *

...బ్రవరి మొదటివారంలో జరిగిన నెల్లూరులు ...చాయితీ ఎన్నికలు మారనరాజ్యాంగం ప్రకా... ...వయోజన ఓటర్లజాబితాలపై జరగకపోవుట ... రద్దుచేయవల్సిందని పాతఓటర్ల లిస్టులో లేని ...త్త లిస్టులో ఓటరుగానున్న వ్యక్తి తరఫున ...కోర్టులో "రిట్" దరఖాస్తు దాఖలుచేయ...

నెల్లూరులు పంచాయితీ ఎన్నికల సక్రమ... ...ద్రయాలు హైకోర్టు నిర్ణయించగలదు. కాని జరి... ...న ఎన్నికలు పంచాయితీ బోర్డు కే జరిగినవే ...అయినా అభ్యర్థులు అటు రంగాగారికి యిటు ...మంత్రివర్గానికి చెందినవారని, రంగాగారికి ...జిల్లాలో ప్రాబల్యంలేదని రుజువుచేయాలని ...మంత్రివర్గంవారు ...యకర్తల ప్రచారంచి ...రంగాగారివర్గం ఓడిపోయిందని ప్రచారం ... నిజానికి నెల్లూరులుతోకూడా మింగతా ...మాల అన్నిటిలోకల్ సేకల రెండుపార్టీలలో ...గనేలో రంగాగారి బంధువర్గము బలము ... గుంటూరుజిల్లా మంత్రివర్గీయులకు ...ఎన్నికలనుండి రాజకీయ ప్రయోజనాలు ...కాలనే ఉద్దేశంతో రెండుగ్రూపుల బల... ...ం జరిగింది. మంత్రివర్గీయులు బలపరిచిన ... మెజారిటీతో గెలవడంసంభవించింది. ...ఎన్నికలు క్రమవిరుద్ధమని రద్దుచేయాలనే ... హైకోర్టుముందు దరఖాస్తు.

*  *  *  *

...సేరాలవాడులో ప్రతిష్టించబడిన గాంధీజీ, ...చి, శిరాజ్. లిట్ విగ్రహాలు రాకపోక... ...అభ్యంతరకరంగా వున్నాయనే కారణంపై ...కబని కమిషనరు ఉత్తర్వులతో ప్రజాప్రకు...

ప్రభుత్వంకూడా భాయంచేసింది. ఈ విగ్ర... హాల ప్రతిష్ట తీసివేయుట వెనుక గుంటూరు జిల్లా రాజకీయాల ప్రభావంకూడా వుండిఉంటారు.


ఏమయినా కళా వెంకటరావుగారిచే విజయ వాడ కాశీశ్వరరావు మార్కెటు కెదురుగానున్న చౌకులో మునిసిపాలిటీ అనుమతివైవాలేకుండా ఆవిష్కరించబడిన గాంధీజీ పేరుతోవుండే విగ్ర హాముకు రెండుసంవత్సరాలుగా వుంటున్నా తీసి వేయుమని ప్రభుత్వము ఎందుకుఅనలేదో తెలియదు. కళా ఆవిష్కరించారనా? గాంధీజీ అస్తికల నిమజ్జనంలోజున చేసారనా? మంత్రివర్గీయుల్లో ముఖ్యుడు చిట్టిబాలమునకు లోపమనా?

*  *  *

చేనేత పార్శ్రామికుల సత్యాగ్రహం గుం టూరులో తొమ్మిదిరోజులు సాగించిన అనం తరం మంత్రి చంద్రమౌళిగారి జోక్యంవల్ల విర మించబడింది. ఈసందర్భంలో ఆజిల్లా కాంగ్రెసు వారుల ప్రవర్తన జ్ఞాపకముంచుకోవాలి.

ఫిబ్రవరి 15 నుండి తొమ్మిది దినాలు జరిగిన యీ చేనేత సత్యాగ్రహం బయ్యపరంగానే ముగి...

—కొరవ ఆఖరు పేజీలో



# భూ నిర్వహణ విషయమై కుమరప్ప కమిటీ సూచనలు

మేము సిఫారసు చేసే వ్యవసాయ సంస్కరణలను అమలు పరచడానికి అవశ్యకమైన క్రొత్త అధికారవర్గం విషయమై ఇక మూడు అధ్యాయాల లోకి సూచించాము. ఈ సంస్కరణలు అతి ప్రాథమిక స్వభావం కలవి కావటంవల్ల ప్రస్తుతం ఉంటున్న భూమి నిర్వహణ అధికారవర్గంతోటి వాటిని అమలు పరచడం సాధ్యంకాదు. రాయల్ కమీషన్ వారి నివేదికలోని ఈ క్రింది భాగాన్ని బట్టి, 1928 సం॥ము నాటికే, మేలైన విత్తనాలను రైతులు ఎక్కువగా ఉపయోగించేటట్లు ప్రచారం సాగించడం వంటి సాధారణ విషయాలలో కూడా ప్రభుత్వ అధికారవర్గం మీద రాయల్ కమీషనువారు విశ్వాసం ఉంచలేక పోయారని స్పష్టమవుతుంది.

"అనేక సందర్భాలలో, ఫలానిపని ఈ విధంగా చేయాలని ఇతరులకు బోధించేందుకంటే, తామే వారి పని చేసిపెట్టడం సులభతరమే గాక, పనికూడా తొందరగా అవుతుంది: దీనికి అద్భుతమైన సంకుచిత పరిహద్దులను త్రోసి వేయవచ్చు. ఉదాహరణానికి, దొరికేకు విత్తనాలను ప్రభుత్వ వ్యవసాయశాఖ వారే పంపకం చేయవచ్చు. పది లక్షలు లేదా ఇంకా ఎక్కువ ఎకరాలలో క్రొత్తరకం ప్రత్తి లేక గోధుమ పండించవచ్చు. కానీ, ఈ ఫలితం దానిపాటికి అది తృప్తికరంగా వున్నా, భారత దేశంలో ప్రతి ఎకరాలోనూ మేలైన విత్తనాలు చల్లి పంట పండించాలనే సమస్యకు అది చేసే తోడ్పాటు మిక్కిలి స్వల్పం. 5 లక్షల గ్రామాల విషయం చూడవలసి వచ్చినప్పుడు, ఏ అధికార సంస్థకానీ ఆ గ్రామాలలోని ప్రతి వ్యక్తికీ అందుకోలేకపోవటం ప్రత్యక్షంగా తెలిసిపోయే యదార్థమే. ఈ పని సాధించాలంటే, తమకు తామే సహాయకారులుగా వుండేటట్లు ప్రజలను సంఘటిత పరచడం అవసరం. వారి స్థానిక సంస్థలను పెద్ద సంఘాలుగా సమీకరించాలి. ప్రతి గ్రామానికి వివిధ ప్రభుత్వ శాఖలు ఏమేమి పంపదలచుకొన్నా సరే అవి అందేటట్లుగా ఒక అధికారవర్గం సృష్టిఅయ్యే వరకు పై విధంగా జరగవలసిందే." (1928 సం॥పు రాయల్ కమీషన్ వారి రిపోర్టులో 468 పేజీ.)

కాంగ్రెసు వ్యవసాయ సంస్కరణల కమిటీవారి నివేదికనుండి ఇప్పటికి మూడు అధ్యాయాలు పూర్తిగా ప్రకటించాం. భారతదేశంలోని వివిధ వ్యవసాయ విధానాలు, భూమి హక్కులు, సహకార వ్యవసాయ విధానం — అనుమూడు అంశాలను గురించి జరిగిన మూడు అధ్యాయాలలోనూ సవివరంగా చర్చించబడింది.

మన దేశంలోని వివిధ వ్యవసాయ విధానాల నన్నిటినీ తొలగించి ఒక ప్రత్యేక పద్ధతిని ప్రవేశ పెట్టడం ఆచరణ సాధ్యమైన పని కాదనీ, మన దేశపు వ్యవసాయ విధానాన్ని ఈ క్రింది ముఖ్యాంశాలననుసరించి రూపొందించుకోవలసి వుంటుందనీ, కుమరప్ప కమిటీవారి అభిప్రాయం. వారు చెప్పే అంశాలు:—

(1) వ్యవసాయ ఆర్థికంరైతు, తనయొక్క వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవటానికి అవకాశం కలుగ చేయాలి.

(2) ఒక వర్గం ఇంకొక వర్గాన్ని దోపిడి చేసుకోడానికి అవకాశం వుండరాదు.

(3) అధికతమ ఉత్పత్తిని సాధించే సామర్థ్యం కావాలి.

(4) సంస్కరణలన్నీ ఆచరణ యోగ్యమైనవిగా ఉండితీరాలి.

ఈ వ్యాసంతో కమిటీవారి నివేదికలోని నాల్గవ అధ్యాయం ప్రారంభ మవుతుంది. ఇందులో కమిటీవారు సూచించు సంస్కరణలను అమలు పరచడానికి అవశ్యకమైన అధికార వర్గం విషయమై చర్చించబడింది. —ఎడిటర్.




లలో సాధింపబడే అభివృద్ధి, భూమి అభివృద్ధులలో, ఆర్థిక విషయాలు సన్నిహితమై ఉండటం అవసరంగనుక.

మేముసూచించే క్రొత్త భూనిర్వహణ అధికారవర్గానికి ప్రాతిపదికగా గ్రామ పంచాయతీలు, గ్రామబహుళార్థ సహకార సంఘాలుఉంటాయి. ఇందు నిమిత్తం, ప్రాంతీయంగా సామరస్యం ఉండటం అవసరమనిమా అభిప్రాయం: ముఖ్యంగా పంటను ఒకప్లాను ప్రకారం నిర్ణయించుకోడం సహకారవ్యవసాయంలో ప్రయోగాలుజరపడం నిర్ణీత క్రియలో ధాన్యం అమ్మకోడం గ్రామంలో ధన సంబంధమైన లేవాదేవీలు ఒక దారికి తేవడం, మిగులుగావున్న కూలివాళ్ళను తొలగించడం, వారికి పని కల్పించడం, భూమిని బాగుచేయడం ప్లానుప్రకారం జరిపించడం, ధర

— తరువాత 15 వ పేజీలో

# వ్యవసాయ సంస్కరణలను అమలు పరచుటకు అవశ్యకమైన క్రొత్త అధికారవర్గం

1948 సం॥పు ఆహార పదార్థాల విధాన నిర్ణయ సంఘం (ఫుడ్ గ్రెయిన్సు పాలసీ కమిటీ) వారు అధికాహారోత్పత్తి ప్రణాళికను సమీక్షిస్తూ ఇలా తెలిపారు:— "మా దృష్టిలో ఇదివరకు అధికాహారోత్పత్తికై జరిగిన కృషి అంతా ప్రభుత్వం పని జరిపించటంలో స్వభావసిద్ధంగా ఏర్పడివున్న కాలయాపన కారణంగా విఫలమైనాయి." (1948 సం॥పు ఫుడ్ గ్రెయిన్సు పాలసీ కమిటీవారి అంతిమ నివేదికలో పే. 17.)

ఆహార పదార్థాల విధాన నిర్ణయ సంఘపు నివేదికయందు డా॥ వి. కె. ఆర్. వి. రావుగారు తన అభిప్రాయ విభేదాన్ని ఇలా వివరించారు.

అధికార విధానపు దృష్టిని మార్చుకొని ప్రజాస్వామిక సహకార విధానపు దృష్టిని అలవర్చుకోకపోతే రాష్ట్రీయ ఆహారోత్పత్తి పథకాలు విజయవంతమయ్యే అవకాశంలేదని నా ఉద్దేశం. అందుచేత, రైతుల సహకారసంఘాల, గ్రామపంచాయతీల నిర్మాణానికే నేను ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తాను. వాటిపై అధికవిశ్వాసం ఉంచి, అధిక ఆహారోత్పత్తి సాధనకు బహుముఖంగా పనిచేయగలవని వాదిస్తాను." (ఫుడ్ గ్రెయిన్సు పాలసీ కమిటీ అంతిమ నివేదిక పే. 58)

రెవిన్యూడిపార్టుమెంటు కార్యకలాపాలలో నుంచి ప్రభుత్వ కుదాల నిర్వహణకు సంబంధించిన పనులను వేరు చేయవలసిన అవసరాన్ని సూక్ష్మగా డ్రిల్ కమిటీ నొక్కి చెప్పింది. వేరుచేయడం ఎందుకోసమంటే, భూమిని ఒక ప్లానుప్రకారం, వృద్ధిచేసే ఏ ప్రణాళికలోగానీ వ్యవసాయపద్ధతుల

## రైతు పంచాంగం

### దేశస్థితి

1951 మార్చి 6, 7, 8, తేదీలలో, కుంభరాశిన రవి, చంద్ర, బుధ, గురు, రాహువు, కూటదోషము ఇట్లుండుట దేశపు పరిపాలకులకు అరిష్టము కలుగవచ్చును.

### గురుమౌఢ్యము

ఫిబ్రవరి 26 తేదీమొదలు, మార్చి 29 తేదీవరకు పశ్చాద స్తమిత గురుమౌఢ్యము, శుభకార్యములు చేయరాదు.

—ఉదయా స్తమయములు—

మార్చినెల 1 తేదీమొదలు 9 తేదీవరకు ఉ 6-20 సా॥ 6-5 గంటలకు.

### మార్చితిథులు

| | | | |
|---|---|---|---|
| 3 శని. | దశమి | పగలు | 10-11 గ॥ వ |
| 4 ఆది. | ఏకాదశి. | ఉ॥ | 7-50 గ॥ వ |
| | ద్వాదశి | తె॥ | 5-52 గ॥ వ |
| 5 సోమ. | త్రయోదశి | ,, | 4. 9 గ॥ వ |
| 6 మంగళ. | చతుర్దశి | తెల్లె. | 2 గ॥వ మహాశివరాత్రి |
| 7 బుధ ● | అమావాస్య | రా | 2. 2 గ॥ వ |
| 8 గురు. | ఫాల్గుణ శుద్ధపాడ్యమి | రా॥ | 1-43 గ॥ వ |
| 9 శుక్ర. | విదియ | రా॥ | 1.51 గ॥ వ |

వి:రా:- ఫిబ్రవరి 6 తేది మహాశివరాత్రి.

—విష్ణుగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

SERVING AGRICULTURISTS THROUGH CHEMISTRY

పుష్కలమైన పంట నిరాఘాటంగా ఏలపొందకూడదు?



లోటస్ బ్రాండు ఫెర్టిలైజర్లు – యిరువుగా వాడండి

— ఎరువులవిషయంలో సమ్మోదింపవలసినది మీకు లాభకరం, మైసూరు ఫెర్టిలైజర్ కంపెనీ, పోస్టుబాక్సు నె 1206 రు — మద్రాసు.

* మైసూరు ఫెర్టిలైజర్ కంపెనీ వారు తయారుచేసిన సమపక్వమైన ఎరువులవంటివి మీ భూమికి జీవశక్తి నివ్వగలవు.
* వేంచు సాంకేతంగా వెయ్యటానికి ఇవి యొక్క ప్రశస్తమైన సాధనమని భూరసాయన శాస్త్రవేత్తలు కనుగొన్నారు.

LOTUS BRAND

THE MYSORE FERTILISER COMPANY POST BOX No. 1206. MADRAS. I.

Offices: BANGALORE, KUPPAM, ERODE, METTUPALAYAM, COONOOR & OOTY.

# చిత్రజగత్

ఆముంచర్ల

చిత్రసమీక్ష

## రోహిణీవారి 'నిర్దోషి'

★

హెచ్. యం. రెడ్డి గారి చిత్రం అంటే ఇక సందేహం లేదన్నమాట. తప్పకుండా విజయం పొంది తీరుతుందని విడుదల కాకముందు నుంచే ప్రతివారికీ ఒక విధమైన ఘట్టినమ్మకం. "నిర్దోషి" ఈ అభిప్రాయాన్ని కాలద్రోయకుండా, కొంత వరకూ పాతలా ప్రేక్షకుని మెదడుపై చెరగని వారి వరకూ ప్రతివారికీ సంతృప్తి ఇవ్వ కలుగుతుంది.

అయితే ఒక క్రొత్త చిత్రాన్ని చూచామనే తృప్తిపూర్తిగా పొందలేము, ప్రేక్షకుడు. అందుకు కారణం, కథ మామూలు పాత ధోరణిలోనే నడవడం భార్యపై భర్తకు అనుమానం కలిగి ఇంటినుంచి తరిమివేయడం; కడకు భార్య నిర్దోషినిగా ఋజువైన పిమ్మట దంపతు లిద్దరూ మరలా కలిసి సుఖించడం–ఇది ప్రధాన ఇతివృత్తం.

కథలో క్రొత్తదనంగా కనిపించే అంశాలు కొందున్నాయి. "ప్రేమనేయ, పెళ్ళిచేసు; బంధం వేసు, ఆనందంతేయ"–అని పలికే యువతి పాత్ర ఒకటి, మనిషిని పోలిన మనిషే వుండటం, తమ్ముళ్ళంగా ప్రధాన ఘట్టం ఏర్పడటం.

మైన పేర్కొన్న వింత యువతి పేరు శారద. ఈమె ఒక పేద వకీలును ప్రేమిస్తుంది; తన బావ బాలక్రిష్ణను పెళ్ళిచేసుకోవాలని అనుకొంటుంది కాని అతడేమో ఒక పల్లెకుపోయి మాచిందే తడవుగా ఒక పిల్లను–నిర్మలను–ప్రేమించి పెళ్ళిచేసుకొంటాడు. ఈ పెళ్ళి విషయంలో హెచ్. యం. రెడ్డిగారు క్రొత్తదారి తొక్కినందుకు అభినందించాలి. వేలు వేలు ఖర్చుచేస్తేనేగాని పెళ్ళికాదను

—కొరవ 12 వ పేజీలో



తిలోత్తమలో కనకం, కొండయ్యలు

## ఇండియా పాకిస్థానుల మధ్య వర్తక వ్యాపారాలలో సినిమా ప్రసక్తిలేకపోవుట శోచనీయం

ఇండియా పాకిస్తానుల మధ్య వాణిజ్య ఒడంబడిక కుదిరింది. ఫిబ్రవరి 28 తేదీనుంచి ఈ ఒడంబడిక అమలులోకి వస్తుందికూడా.

ఈ ఒడంబడికలో పేర్కొనబడిన సరకులలో పాకిస్తానునుంచి జనపనార, ప్రత్తి, ఆహార ధాన్యాలు, చర్మాలు, దిగుమతిచేసిన తోళ్ళు; ఇండియానుంచి బొగ్గు, ఇనుము, ఉక్కు, సిమెంటు కలప, గుడ్డలు–ఇత్యాదిం. వీనిలో చలనచిత్రాల ప్రసక్తి మాత్రం లేకపోలేదు.

ఇండియా నుంచి పాకిస్థానుకు ఎగుమతి అవుతుండిన చిత్రాలవల్ల ఏడాదికి కోటిరూపాయలకు పైగా ఆదాయంవస్తుండిన విషయం తెలిసికూడా ఇలా జరగడం శోచనీయం.

కరెన్సీ మారకం విషయంలోనూ కష్టనష్టాలు హెచ్చుగావుండడంచేతనూ చిత్రాల ఎగుమతి కష్టతరం కావడంచేత, నిర్మాతలు పాకిస్తానుకు ఫిలిములు పంపడానికి దొంగ తిరుగుడు మార్గాలను ఆశ్రయించవలసి వస్తున్నదట. అలాగే ఈ వాణిజ్య ఒడంబడికలో చలనచిత్రాల ఎగుమతి దిగుమతి విషయములకుకూడా ఒక సవ్యమైన ఏర్పాటు జరిగివుంటే ఉభయ దేశాలకు బాగుండేదికదా!

బహుశా, ప్రభుత్వ అంతస్థులలో చర్చించదగినంత ఆర్థిక ఫిలిం పరిశ్రమకులేదనే ఉభయ ప్రభుత్వాల ధోరణిగా కనిపిస్తున్నది. లేదా ఫిలిం పారిశ్రామిక వర్గాలవారు ఈ విషయంలో ప్రభుత్వాలోక్యం లేకుండటే మంచిదని–(బహుశా ప్రస్తుతం వారివ్యాపారంలోని అపసవ్యమార్గాలు బట్టబయలు కాకద్దునని) అనుకొన్నారా?

ఏమైనా, పాకిస్తానుతో జరిగిన వాణిజ్యవడంబడికలో ఫిలింపరిశ్రమ విషయంకూడా చేర్చబడి వుండవలసింది. ఇకముందైనా అలా జరుగుతుందనే ఆశిస్తాం.

## 'చిత్రజగత్' పాఠకులకు...

"నిర్దోషి" చిత్రసమీక్ష ఈవారం క్లుప్తంగా ఇవ్వబడింది. వచ్చేవారం సవివరంగా వివిధ అంశాలను చర్చించదలిచాము. పాఠకులు "నిర్దోషి" పై వారివారి అభిప్రాయాలను, అనుమానాలను, ప్రశ్నలను, ప్రశంసలను విస్పష్టముగా వ్రాసి పంపెదరని ఆశిస్తున్నాము.

"నిర్దోషి" సహాయ దర్శకుడు శ్రీ సార్వభౌమరావు గారిని వచ్చేవారం పాఠకులకు పరిచయంచేస్తా.

—"ఆముంచర్ల"

## రంజన్ బొంబాయికి మకాం మార్చాడట

చంద్రలేఖ, నిషాన్, మంగళ, చిత్రాలలో ఉత్తర భారత దేశంలో కూడా ఒక వెలుగు వెలిగిన రంజన్ జెమినీ స్టుడియోనుంచి విడుదలైనాడని "జమీన్‌రైతు" పాఠకులకు తెలుసు. రంజన్ గారు బొంబాయి నగరానికి మకాం మార్చారట. ఫిలిమిస్తానువారు తయారు చేస్తున్న "ఆనందమఠం" అనే చిత్రంలో ప్రధాన పాత్రకు రంజన్‌ను బుక్ చేశారని ప్రధాన నటిగా భానుమతి వుంటుందనీ తెలుస్తున్నది.

••• ••• •••

### క్రొత్త సాంఘిక చిత్రంలో షావుకార్ జానకి


విజయావారి షావుకారు చిత్రంలో ప్రప్రథమంగా ప్రవేశించి నిరుపమానంగా నటించి ప్రేక్షకుల మన్ననలు పొందిన ప్రతిభాశాలిని శ్రీమతి శంకరమంచి జానకి మరొక తెలుగు సాంఘిక చిత్రంలో నటించబోతుంది. ఈ చిత్రం పేరు. "డాక్టర్" జ్యోతిపిక్చర్సువారిచే శ్రీ ముక్కామల కృష్ణమూర్తి దర్శకత్వంలో ఈ సాంఘిక చిత్రం సృష్టికాబోతుంది.

—

### "నిర్దోషి"కి అద్భుతమైన వసూళ్ళు

రోహిణీవారి "నిర్దోషి" కి మొదటి రోజున వసూలైన మొత్తం ఇదివరకు క్రొత్త హాల్లో విడుదలైన చిత్రాలన్నిటి కంటె మించిపోయినట్లు తెలుస్తున్నది. 1950 సం॥ జూలై 28 తేదీ విడుదలైన ఎ. వి. యం. వారి తెలుగు చిత్రం "జీవితం" మొదటి రోజున రు 1851-4-0 టాక్సుఫీను వద్ద వసూలు చేసింది. రెండో రోజు రు1739-1-0 వచ్చింది. ఈనెల ఫిబ్రవరి 24 తేదీ విడుదలైన హెచ్. యం. రెడ్డిగారి 'నిర్దోషి' కి మొదటిదినం రు 1910 లు, రెండో దినం రు 1897-8-0 లు వసూలైనట్లు తెలుస్తున్నది.

ఇప్పటికి వచ్చిన రిపోర్టులనుబట్టి "నిర్దోషి" 'శాశ్వతమైన హిట్' అవుతుందనివిస్పందేహంగా చెప్పవచ్చు.






శాస్త్రీయమైన

భృంగామలక తైలం

*

కల్పాశ్రమము

నెల్లూరు

# వ్యక్తిగతమైన ఈర్ష్యాసూయలతో ప్రభుత్వాన్ని కువిమర్శకు గురిచేయుట నీతివంతులకు తగదు

భారత దేశములోని జనులు, స్వల్ప స్వల్పరాజ్యములలోని జమీందారులగను, రాజులగనునుండిన వారు, తమలో తాము అంతఃకలహములలో పడి ఒకరి నొకరు ద్వేషించుకొని, అల్పమైన బుద్ధులు కలవారై, ఈర్ష్యాసూయలలో నిమగ్నులై, పరదేశీయులై ఇప్పటి చొచ్చుకొన దలచినవారికి, చేయూతనొసగి వారల సహాయముగొని, తమ ప్రక్క రాజ్యములను కబళించి జయించుచు తుదకు నామమాత్రావశిష్టులై. ఇంగ్లీషువారికి దేశమునంతయు స్వాధీనపరచి, వారికి గులాములై తాకట్టుచేయుచు అధోగతిని పడిపోయి ఇంగ్లీషువారి విద్యావ్యాసంగమునకు దాసోహమని, వారి వేషభాషలందు వ్యామోహితులై, దగ్ధమైపోవుచుండగా, కొందరు మహామహులు, ఆ సమయమునకు వలయు మంచిమాటలతో, ప్రార్థనలతో నైనను ఇంగ్లీషువారు దయతలచి, బట్టుబాగీరుగా ప్రసాదించినట్లయినను ఈ దేశస్థులగు మనకు కొన్ని సౌకర్యములను సంస్కరణల మూలమున కైవశముచేసికొనవెంచి "భారతజాతీయమహాసభ"ను నెలకొల్పి, తమ ఆశయములు, న్యాయమైనవనియు, ధర్మబద్ధమైనవనియు కొందరు ఇంగ్లీషువారికిని తోచునట్లు వారలతో సంప్రతింపులు జరుపుకొని, అట్టి ఇంగ్లీషువారినే, ఈ జాతీయ మహాసభకు అధ్యక్షులుగాను, చేసికొని 'శంకులో పోసినదే తీర్థమన్నట్లు' వారిచేతనే వారి జాతి వారగు ప్రభుత్వ ఉన్నతోద్యోగులకు తమ తీర్మానాశయములను పంపుకొనుచు ప్రాధేయపడి, భారతదేశమందలి విద్యావంతులందరును తలలూపి కేసనునట్లు చేసికొని దేశమునంతయు తమ అభిప్రాయములకు త్రిప్పుకొని, భారత జాతీయమహాసభయనగా ప్రబల విద్యావంతులు ధర్మసమ్మతముగా నెలకొల్పి జరుపుకొను ఒకమహాసంస్థయను పేరును ప్రాశ్చాత్య దేశములందు సంపాదించుకొని 'కాంగ్రెస్' అన్న సర్వసామాన్యముగ అందరికి తెలియునట్లు చేసికొనినదుపుచు, ఎన్నియో సంవత్సరములు జరుగగా ఇంగ్లీషువారు నైకతిప్ప

శ్రీ కొమండూరు
పార్థసారథి అయ్యంగార్

మాటలుచెప్పుచు తమకై తమైన ఏస్వల్ప ఆర్థిక సంబంధమైన అధికారమును వదలుటకు కిష్టపడక భారతదేశియలక్ష్మిని తమ దేశమునకు కొనిపోవుచుండగా, శ్రీ గాంధీమహాత్ముడు, ఎట్లు లోకమాన్య బాల గంగాధర తిలక్ గారి నిర్యాణము నాటికి ఇకదేశమునకు నాయకుడెవరు అని జనులు వాపోవలసి ఏర్పడుసమయమునకు సరిగా, అందుకొని, ఆ మహామహుని అడుగులలో నడచి, చెరకా 'బెల్లం పెట్టు' మన్న పెట్టురాజ్యము కాదీ బ్రిటిష్ సామ్రాజ్యమని, పూని సత్యాగ్రహములలో "ఇంటిలోని పోరు ఇంతింత కాదురా" అని బ్రిటిష్‌వారికి చూపించి సహాయ నిరాకరణోద్యమమును నెలకొల్పి, దేశములోని విద్యావంతులు ప్రఖ్యాతమైనవీరు తా మలవరచుకున్న సుఖజీవనమునకు భంగకరముగా పోవలెను బ్రిటిష్ వారికి

—తరువాయి 13 పేజీలో

## లోకాభిరామాయణం

చుండి జగన్నాథం

### రైల్వేచార్జీల హెచ్చింపు - కాశ్మీర్ విషయంలో బ్రిటన్ అమెరికాల అధికప్రసంగం - యుద్ధాన్ని తప్పించడమే ట్రూమన్ సంకల్పమైతే....- క్రొత్తరకం రాకెట్ విమానాలకు ఆటంశక్తి

మళ్లీ రైలుచార్జీలు పెరిగినవి. సామాన్యుడికి "అర్థమైన రైల్వేబడ్జెట్" సారాంశం ఇది. ఎట్లయితేనేమి, దాదాపు 22 కోట్ల మిగులు చూపించారు.

యుద్ధానంతరం ప్రయాణీకుల సంఖ్య హెచ్చిన మాట నిజమే గాని, వారిలో అత్యధిక సంఖ్యాకుల సౌకర్యార్థం జరిగిన విశేషమైన వసతులు కానరావు.

★

కాశ్మీర్ విషయంలో బ్రిటన్ అమెరికాలు మళ్లీ అధికప్రసంగం ఆరంభించినవి.

షేక్ అబ్దుల్లా చర్యను నిరోధించడానికి రెండు రాజ్యాలు పూనుకున్నవి. ఇవి ఇంగువకట్టిన గుడ్డలు.

కొరియాలో వీటి వైఖరికి, కాశ్మీర్‌లో వీటి వైఖరికి గల తారతమ్యాన్ని పరిశీలించండి. ఉత్తరకొరియా అక్కడ 'దుష్టశక్తి' (Aggressor) అయితే, కాశ్మీరులో పాకిస్థాన్ అట్టిదే. ఉ. కొరియాలో రాజీ కుదరకపోతే, పాకిస్థాన్‌తో ఎలా కుదురుతుంది? ఇదివిచిత్రమైన హేతువాదము.

తటస్థులైన వారి సేనలు కాశ్మీర్‌లో వుండవలెనట. అప్పుడు జనవాక్యం ప్రకటన కావలెనట. అట్లయితే జమ్మూ ఇండియాకూ, కాశ్మీర్‌లోయ పాకిస్తానుకూ పోగల అవకాశము ఉండవచ్చునని వారి ఆశయట.

అసలు కాశ్మీర్ సమస్యను ప్రపంచసమితి ఎదుటకు తీసుకవెళ్లడమే తప్పిదము. ఇంతటనైనా, ఇండియా ఆ వ్యవహారమున్నా అక్కడనుంచి ఉపసంహరించుకొనుట మంచిది.

★

పసిఫిక్ ప్రాంతరక్షణ కొఱకై ఒక ఒడంబడికను సిద్ధంచేయ వలసిందని, ఆస్ట్రేలియా, న్యూజీల్యాండు దేశములు అమెరికాను ఒత్తిడిచేసినవి. జపాన్ను స్వేచ్ఛగా విడిచే సంకల్పమును అమెరికా వెల్లడించినది మొదలు, వాటిభయము అధికమైనది.

ప్రత్యేకముగా ఆ దేశముల ప్రతినిధులతో ఈ విషయమై చర్చించి, అమెరికా ప్రతినిధులు అభయమిచ్చినారు. కాని ఆ దేశములకు భీతి తొలగలేదు.

అందువల్ల. అమెరికా విదేశాంగమంత్రి అచిసన్ తిరిగి ఆదేశములకు అభయమిచ్చెను.

★

కొరియాలో మళ్లీ 38 వ అక్షాంశ రేఖను దాటవలసివస్తే, ఆ నిర్ణయమునకు రాగల అధికారం

—తరువాయి 13 పేజీలో


## కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు - మెదడుకు
అద్భుతమైన శాస్త్రోక్తమగు
తలనూనె

వెంట్రుకలు రాలిపోవుటను నివారించును - తలను - మెదడును చల్లబరచి - వెంట్రుకల మొదళ్ళను గట్టిపరచును - శిరోజములకు అందమును - కాంతిని కలిగించి దీని గంధ పరిమళము వలన మనసునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.



## ఓటో దిల్ బహార్ [రిజిష్టర్డు]



ఆకర్షణీయమును ప్రజాను రంజకము
ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు
మీ సహవాసుల ఆనందము నొందుడు.

సువాసన గొప్పగుటయందు అసమానప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసనద్రవ్యమును కొన్ని బొట్లు మీ చేతిమాలుపై చల్లుకొనినచో చుట్టుప్రక్కలనెల్ల ఘుమఘుమ మనోహరవాసన వెదజల్లును.

అంతటను అమ్మబడును, అత్యుత్తమమైన సబ్బులు.

AGTS:- Anglo-Indian Drug & Chemical Co., BOMBAY


## సభా తత్త్వాలు

★

కల్లకపటము తెలుగనట్టి
పల్లెపల్లెగా నిలకరించే
జానపదముల సమత తత్త్వమురా
ఈ సభాతత్త్వము
పేదజనముల వేదనల కథరా!

• • •

దున్నబోతే తరుగిలేదు
కట్టబోతే గాడిలేదు
జోడుగిత్తలు జేయి రూకలురా!
ఈపాడుబ్రతుకులు
మండిపోయిన బండలాయెనురా!

• • •

విత్తబోతే గింజలేదు
త్రాగబోతే గంజిలేదు
తీరుతాగి జమీందార్లకురా
హై సిన్నులిచ్చగ
తిండవాలతో నాట్యమాడిరిరా!

• • •

తెగిన చెరువుకు కట్టలేవే
తెరువలేదు తగలులేవు
మంత్రివర్యుల మాటలివిగోరా!
ఆకాశవీధుల
గింగురంటూ సుడులుదిరిగెనురా!

• • •

దారిలేదు తీరులేదు
వదుపుకోను బరువులేవు
కైకుంఠతి నోదాయయ్యెనురా!
మనకళ్లుగప్పి
కలగనోళ్లు మిగులుచుండిరిరా!

• • •

జమీందారు బిల్లులంటూ
జగతికంతా చాటుతుంటే
జాణదొరలు పంగ తెగిరిరా
పచ్చని పెట్లు
భాగ్గుతో బంగారుకేసిరిరా!

• • •

ఎకరమునకే రెండుపందలు
ఏడుదిరిగితే వాల్గుపందలు
సన్నరైతు కన్నుపొడిచెనురా
ధాన్యాలశిస్తులు
పేదజనముల నేదపెట్టెనురా?

• • •

కంట్రోళ్లు కేసినింగు
పంటకుప్పల మీదదాడులు
కడుపుగొట్టే కాలమయ్యెనురా?
చినచిన్న రైతులు
నోరుగోడుగ మేడిచిడిచిరిరా?
కట్టక్రింద జొన్నచేలు
నిట్టనిలువున ఎండిపోతే
పట్టుమని ప్రాధేయపడు మెంటుతురా!
ప్రాణోటువ్రాసి
పుట్టి కొనిరెడు కాలమాయెనురా!
ఇనాముదారులు వేలకేసులు
బనాయించిరి కోర్టులందున
పల్లెకే వాళ్ళుబ్బగంటుట
ఈ రైతులంతా
చాకిరీలకు పుట్టినారంటూ!

—కె. సభా


గనోక్వెల్
అన్ని నెలలకు గంటలలో గుణము

# ఉదయగిరి, కనిగిరి, పొదిలి, దర్శి, కందుకూరు తాలూకా లలో గోపాలరెడ్డిగారి పర్యటన

ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు గత 22 23 తేదులందు క్షామపీడితమైన ఉదయగిరి, కనిగిరి, పొదిలి, దర్శి, కందుకూరు, తాలూకాలలో పర్యటించిరి.

21 తేది మార్టూరుపేట, వెంకటగిరి, రాపూరు తాలూకాలలో సంచరించి, రాత్రి నెల్లూరుచేరి, 22 తేది వుదయం బయలుదేరి వింజమూరుపోయిరి మంత్రిగారితో కూడా కలెక్టరు శ్రీ [illegible] పి.ఏ., జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారలుండిరి.

## వింజమూరు

పంచాయితీబోర్డు ఆఫీసులో స్వర్గీయ గణపం బాలకృష్ణారెడ్డిగారి చిత్రపటాన్ని మంత్రిగారు ఆవిష్కరించిరి. పంచాయితీబోర్డువారు సమర్పించిన మెమోరాండంలో పిల్లపేరును తిమ్మాపురం వద్ద అడ్డగించి పూటుకూరు, వింజమూరు, చెరువులకు నీటివసతి కల్పించాలని, హైస్కూలు పెట్టాలని కోరారు.

యువజన కాంగ్రెస్ వారు యిచ్చిన సన్మాన పత్రంలో హైస్కూలు అవసరాన్ని తెల్పిరి. చేనేతవారు నూలులేక బాధపడిపోతున్నారని, గణపం వెంకటప్పచెరువు, యర్రబల్లిపాలెం చెరువు కలిపి రిపేరుచేస్తే వెయ్యి ఎకరాలు సాగు కాగలదని, నాయుడుగుంట బొమ్మరాయిచెరువు గ్రామం చెరువు, కొండపల్లి నాగలింగంచెరువు రిపేర్లు చేయించాలని, యినుము, చక్కెర మొదలగు కంట్రోలువస్తువులు కో ఆపరేటివ్ స్టోరుద్వారా మాత్రమే యిప్పించాలని కోరిరి.

గోపాలరెడ్డిగారు జవాబుచెప్తూ హైస్కూలుకు స్థానికంగా కొంత సహాయం లభిస్తే, ప్రభుత్వం పూనుకుంటుందని, అంతా ప్రభుత్వాన్ని చెయ్యమనడం భావ్యం కాదని, ఓట్లిచ్చారని నోట్లు తెచ్చిపెట్టలేమని చెప్పారు. ఇరిగేషన్ విషయంలో తగిన సహాయం చేయగలమన్నారు.

వింజమూరు గ్రామస్తులు హైస్కూలుకు 10 వే లిచ్చుటకు వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది.

## ఉదయగిరి

తాలూకా అభివృద్ధి సంఘము, తాలూకా కాంగ్రెస్ సంఘములవారు మెమోరాండములు సమర్పించిరి. హరిజనులు ఇచ్చిన స్వాగతపత్రంలో భూమి భూములు సాగుకివ్వాలని, చాలినంత నూలునిచ్చి నేత నేయువారికి వృత్తి కల్పించాలని కోరిరి.



అభివృద్ధి సంఘమువారి విందులో [illegible] గోపాలరెడ్డిగారు గండిపాలెం ప్రాజెక్టుయొక్క పుల్లాయపల్లి కాల్వ అయినా, తిమ్మా పురం ప్రాజెక్టుయినా విడివిడిగా పెద్ద నిర్మాణానికిచ్చి, ఫలానిపని చేయమంటే చేయగలమే గాని, అంతను అన్నికోరికలే చేయడం సాధ్యమా? అని అనిరి అసలు గండిపాలెం ప్రాజెక్టు అవి వుండదని, ప్రస్తుతం గండి ప్రాజెక్టు ఎక్కిమీవద్ద అధికంగా వున్నదియు యిప్పట్లో సాధ్యపడదని చెప్పిరి. రాజకీయంగా ఆర్థికంగా, సాంఘికంగా, నైతికంగా, మనుష్యుల వభివృద్ధి పరచండి అని చెప్పుకొన్న రైతు యువకులకు, దగ్గర పాఠాలలో హైస్కూలువున్నా చదువుకొని అభివృద్ధికిరాండి అని పలకోయిచ్చిరి.

భోజనానంతరం ముత్తలూరు, నర్రవాడ, పలుగుంటపాడు, రామగాంధీపురం, పామూరుమీదుగా రాత్రి కందుకూరుచేరిరి.

## కనిగిరి

9 గంటలకు కనిగిరిచేరిరి. పౌరకామ్యు ప్రత్యేకులు మంత్రిగారికి స్వాగతమిచ్చిరి.

కనిగిరి, పొదిలి, దర్శితాలూకాల ప్రజల తరఫున మంత్రిగారికి సమర్పించిన వినతి పత్రంలో కొత్తగనుమసెక్కు మొత్తం తక్కువలేక తమకేమాత్రం వుపయోగపడదని; నెల్లూరు ధర్మల్ స్టేషను తమ ప్రాంతమున వుపయోగపడదు కాబట్టి, తమకు వేరొక ధర్మల్ స్టేషను నిర్మించడమో, లేక నెల్లూరు స్టేషను సహాయం తమకందునట్లు చేయగలిగినచో; బావులలో నీరులేదని, పవర్ డ్రిల్ బోరింగ్ సెట్టు ద్వారా ట్యూబులుపెట్టి తవ్వించిన పూటలుపడి పానికి వుపయోగపడునని; ప్రభుత్వ యంత్ర

—కొరత 8 వ పేజీలో

*Long Awaited!!*

GRAND OPENING OF

THE PREMIER THEATRE

**SESH MAHAL**

NELLORE

*Installed with*

**Latest "WESTREX" Master Sound system**

ON

*6--3--1951*

WITH

**BHAKTA POTANA**

*Special Features?*

SOUND SUPERB
ELEGANTLY DESIGNED
SEATING A SPECIALITY
HOUSE FOR ENTERTAINMENT
MAHAL OF BEAUTY
ARTISTICALLY DECORATED
HAPPY RESORT
ACE OF THEATRES
LIGHTING MARVELLOUS

Your Patronage Solicited.

ఆనందముతో నిరీక్షింపబడుచుండిన ★★

కళాశోభితమైన సినిమాహాల్

**శేష్‌మహాల్**

నెల్లూరు

ఆధునిక శబ్దోత్పత్తియంత్రం

"వెస్ట్రెక్సుమాస్టర్ సౌండ్ సిస్టంతో" అలరించబడినది

**6-3-51** ప్రారంభ సుదినం

వాహినీవారి

**"భక్త పోతన"**

సందర్శనంతో

"శేష్‌మహాల్" ప్రత్యేకత:

మనోరంజకమైన ఆకారము
కళాభరితమైన అలంకరణ
కన్నులపండువైన కాంతి
సుస్పష్టమయిన ధ్వని
సుఖదాయకమైన ఆసనములు
నెల్లూరిలో ఉత్తమ సినిమాహాల్

శేష్‌మహాలే........

## కృష్ణా తరంగాలు

[10 వ పేజీ కొరకు]

డంలో చాలా శాశ్వతమైనది మూలబడుతోంది, మునిసిపాలిటీలకు ఆదాయమిచ్చే విధానములను రద్దుచేస్తున్నదని ఛాంబర్ ఆఫ్ కామర్సు మద్రాసు ప్రభుత్వమునకు పంపిన మెమొరాండమును విజయవాడ మునిసిపల్ కౌన్సిలు సమావేశమై అంగీకరించింది.

ఎలక్ట్రిక్ దీపాలకు, స్తంభాలకు మొదలయిన వాటికింద మునిసిపల్ ఆస్తులవిలువ 6 లక్షలు కాక, స్టాకులోవున్నవి మొత్తము లక్షరూపాయలు విలువచేస్తాయట. వీటికి మొదలుగా మద్రాసు ప్రభుత్వం 50 వేల రూపాయలు నిస్తామంది.

మహారాజుతో చెప్పడుంటే మరీకట్టినా కొట్టమన్నాడట.

• • •

### నాగేశ్వరరావురోడ్డు

నాగేశ్వరరావుపంతులురోడ్డు సిమెంటు కాంక్రీటు చేయడానికి మైసంబసవరం. ఒకసిమెంటు మిక్సర్‌ను 7,500 రూపాయల ఖరీదుతో కొనడానికి మునిసిపల్ కౌన్సిల్ నిర్ణయించింది.

• • •

### వాటర్ వర్కుల్సు

వాటరు వర్కుల్సుకు అవసరమైన వస్తుసామగ్రి సుమారు 18,590 మొత్తానికి టెండరు అంగీకరించబడింది.

ఖర్చుమాత్రం విపరీతమవుతున్నదిగాని నీళ్లు మాత్రం వచ్చేట్టుగాపలడలేదు. వచ్చేది వేసవికాలం.

• • •

### కృష్ణరాయల శిలావిగ్రహం

సత్యనారాయణపురం స్టేషను సమీపంలో గల మూడురోడ్ల మొగలో దక్షిణంవైపు శ్రీకృష్ణదేవరాయల శిలావిగ్రహం ప్రతిష్ఠించాలని కొందరకు ఆలోచన తట్టింది. "దేశభాషలందు తెలుగు లెస్స" అని రాయలు అభిమానించడమే వీరికి ఆలోచన కలిగించినట్లు వారి విజ్ఞప్తివల్ల తెలుస్తుంది. శ్రీయుతులు దుందేటి సత్యనారాయణ, శిలాల వెంకటసుబ్బయ్యగార్లు విగ్రహ ప్రతిష్ఠకు స్థలమువారు దా యిస్తారట. అందుకేలలో ఏ వుద్యమానికి పోత్సాహానికి లభించదు కనుక అప్పుడే ఆ ప్రాంతానికి శ్రీకృష్ణదేవరాయ నగరం అని పేరు కూడా పెట్టేరట. ఏ కాంగ్రెసు మంత్రివర్యుడనో పట్టుకొని యీ మాత్రం తాపత్రయపడుతే తాలుగు పక్కనేనా రాజీవి అనేది యీ కర్యకర్తలకు తెలియదేమో — ఏమైనా వీరి కార్యక్రమం జయప్రదం కావడం తెలుగుభాషావల్లుగల అభిమానానికి చిహ్నం గాగలదు.

• • •

### తూర్పుకృష్ణా కాంగ్రెస్

తూర్పుకృష్ణా కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో ధాన్యసేకరణ పద్ధతిలో జోనల్ విధానము రద్దుచేయాలని, రాజకీయ బాధితులకు న్యాయంగా భూములు మంజూరు చేసే సందర్భంలో సలహా సంఘముపట్ల యింకో యిద్దరి సభ్యులను నిర్ణయించమని ప్రభుత్వమును కోరుటకు, టూరిస్ట్ బోర్డుకు సంబంధించిన కష్టనష్టములను చెప్పుకొనుటకు,

గు శాలూ కాలలోనూ నిధి వసూలు నిమిత్తము, ప్రచారము నిమిత్తము సంచారము చేయుటకు మూడు కమిటీలను నియమించారు. ఆయా కమిటీలలో శ్రీయుతులు వేమూరు దశరథరామయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్యగార్లు ఆకొండి నాగేశ్వరరావుగార్లు సభ్యులు.



మార్చి 4 నుంచి 11 వరకు పండిట్ నెహ్రూ రాజేంద్రప్రసాద్‌ల సమక్షంలో జరుగనున్న ఆసియా ఒలింపిక్ పోటీల్లో భారతప్రతినిధులుగా పాల్గొనబోతున్న ఆంధ్రులు:— ఎడమనుంచి:— (1) శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు: (మిడిల్ వెయిట్:) (2) శ్రీ కె. ఈశ్వరరావు: (లైట్ హెవీ) (3) శ్రీ చెన్నుపాటి రామకోటయ్య: ఆంధ్ర ఎమెచ్యూర్స్ వెయిట్ లిఫ్టర్స్ ఎసోసియేషన్ కార్యదర్శి. (4) శ్రీ డి. రాజగోపాల్, (హెవీ వెయిట్) (5) శ్రీ యస్. జి. సీతారామన్, (ఫెదర్ వెయిట్).

## ఆంధ్ర రాజకీయాలు

(మొదటి పేజీ కొరవ)

సించవాలి. ప్రభుత్వము వారి కోరికలను అంగీకరించి అమలుచేసేవరకు పూర్తివిజయమవడానికి వీలులేదుకదా.

ప్రభుత్వము, అధికారులూకూడా యీ సత్యాగ్రహ కారణంగా చేనేత పారిశ్రామికులు పడుతున్న పాట్లుచూచి, గ్రహించేందుకు కనువిప్పయింది.

రంగాగారి వర్గముగా పరిగణించబడుతున్న చేనేత పారిశ్రామిక నాయకులు, మద్రాసుశాసనసభ్యులు గుంటూరుజిల్లాలో యీ సమస్య పరిష్కార సందర్భంలో అనుసరించిన విధానం ఏనాటికైనా ఎన్నిప్రశంసలకైనా అర్హమైనది. కాంగ్రెసువారు ఏకంగాగలరన్న విషయాన్ని ధృవపరిచింది.

ఏప్రిల్ నుండి నూలుసరఫరా చక్కబడగల అవకాశము వున్నందున మార్చినెలవరకు కుటుంబానికి సహాయాలు యివ్వాలని, ముష్టియెత్తే దృశ్యం ఆపాలని సత్యాగ్రహులుకోరారు.

దీనితో మంత్రులకు యీవిషయం నచ్చచెప్పించేందుకు ప్రయత్నిస్తానని, సత్యాగ్రహం విరమించవలసినదనే పండితవారి గారి సలహామీదే సత్యాగ్రహం ఆపుచేయబడింది.

చేనేత పారిశ్రామికులకు యిది గర్వింపదగిన విజయం.

కుటీర పారిశ్రామికులు ఏ సంఘటిత ఉద్యమానికి పనికిరారని వాదించే కమ్యూనిష్టులకు యిది చెంపపెట్టు.

## గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్ష ఎన్నిక

వల్లూరు రాజయ్యగారి రాజీనామా కారణంగా ఏర్పడిన గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షస్థానానికి ఎన్నిక యీ 19 తేదీ జరుగుతుందట.




Printer & Publisher N. Sreeramamurthy Zamin Ryot Power Press, 170 Thipparajuvari St. Nellore.